పరిగి: మత్తడి దుంకుతున్న లఖ్నాపూర్ ప్రాజెక్టు

తాండూరు: కాగ్నానది పరవళ్లు..

నీట మునిగిన పంటలు, కూలిన ఇండ్లు

■ పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు ■ రాకపోకలకు అంతరాయం..ప్రయాణాలు వాయిదా ■ తాండూరులో పర్యటించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 2: తాండూరు నియోజకవర్గంలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గం లోని లోతట్టు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వర్షం నీరు నిల్వడంతో ప్రజలకు ఇబ్బం దులు తలెత్తుతున్నాయి. కాగ్నానది, కాక్రవేణి నదులు ఉప్పొంగుతున్నాయి. పలు చోట్ల కాలువలు తెగిపోయి పంటలకు నష్టం వాటిల్లింది. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు చూచించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న స్థానిక నేతలు, అధికారులతో కలిసి సోమవారం పర్యటించారు. నీళ్లు ఎక్కువ నిలువుటకు కారణం తెలుసుకొని చర్యలు చేపట్టారు. ముఖ్యంగా తాండూరులో అక్రమ నిర్మాణాలతో పాటు చిలు కవాగు కబ్జాకు గురికావడాన్ని గమనించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనో హర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అక్రమ నిర్మాణలపై ఉక్కుపాదం మోపుతా మన్నారు. హైదరాబాద్ తరహా తాండూరులోనూ హైడ్రా అమలు చేస్తామ న్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి త్వరలో అక్రమ నిర్మాణాలు కూల్చివే స్తామన్నారు. ఇక మీదట వర్షం నీటితో ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు ప్రకటించారు. భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు, ఇండ్లు కూలిపోయిన ప్రజలకు ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. వర్షంతో పాడైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేస్తామన్నారు. రైతులు, ప్రజలు చాల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసరమైన పని ఉంటేనే బయటికి వెళ్లాలని సూచించారు.

పరిగి: రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో పరిగి మండలంలోని మెజారిటీ చెరువులు మత్తడి దుంకుతున్నాయి. వాగులన్నీ వరద నీటితో ప్రవహి స్తున్నాయి. నియోజకవర్గంలోనే పెద్దదైన లఖ్నాపూర్ ప్రాజెక్టు ఆదివారం సా యంత్రం నుంచి మత్తడి దుంకడం ప్రారంభమైంది. దీంతో పరిగి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రాజెక్టు అందాలు చూసేందుకు పర్యాటకులు వస్తున్నారు. మత్స్యకారులు చేపలు పడుతుండడంతో ప్రాజెక్టు ప్రాంతమంతా కోలాహలంగా మారింది. పరిగి మండల పరిధిలో మొత్తం 53 చెరువులుండగా సోమవారం వరకు 40 చెరువులు నీటితో నిండిపోయి మత్తడి దుంకుతున్నాయి. తద్వారా భూగర్భ జలమట్టం పెరిగేందుకు ఈ వర్షాలు దోహదం చేశాయని చెప్పవచ్చు. ఇదిలావుండగా తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాత ఇండ్లు కూలి పోతున్నాయి. గత రెండు రోజులుగా పరిగి మండల పరిధిలోని కాళ్లాపూర్, చిగు రాల్‌పల్లి గ్రామాల్లో పది ఇండ్లు కూలిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. తెరిపి లేకుండా ఇలాగే వర్షాలు కురిస్తే మరింత నష్టం వాటిల్లే ప్రమాదముంది. వర్షాలతో కాళ్లపూర్ తండాకు చెందిన అమ్రిబాయి ఇల్లు కూలిపోయింది.

వికారాబాద్: మండల పరిధిలోని ధ్యాచారం, గొట్టిముక్కల, మైలార్ దేవ రంపల్లి, నారాయణపూర్, ధన్నారం గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. పత్తి 298 ఎకరాలు, మొక్కజొన్న 21, వరి 32, కందులు 34, కూరగాయలు 37, పసుపు 40 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి, మండల వ్యవ సాయాధికారి జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారి కావ్య పరిశీలించారు. అదే విధంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బూర్గుపల్లిలో మిత్రమ్మ, కురువ

వికారాబాద్:కామరెడ్డిగూడలో కూలిన నాగమణి ఇల్లు

తాండూరు: కాలనీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సాయమ్మలకు చెందిన ఇండ్లు కూలిపోయాయి. మండల పరిధిలోని కామ రెడ్డిగూడలో రిక్కల నాగమణి ఇల్లు వర్షానికి కూలిపోయింది. అదే గ్రామానికి చెందిన కైలా రవీందర్‌రెడ్డి ఇల్లు కూడా పాక్షికంగా దెబ్బతింది. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడిలో ఇండ్లు కూలినట్లు కాలనీ వాసులు తెలిపారు.

బొంరాస్‌పేట : భారీ వర్షాలకు మండలంలోని ఏర్పుమళ్ల కాక్రవాణి ప్రాజెక్టు, బురాన్‌పూర్ చిన్నవాగు ప్రాజెక్టు నిండి అలుగు పారుతుండగా, బొంరాస్‌పేట, మెట్లకుంట, తుంకిమెట్ల, కొత్తూరు, బురాన్‌పూర్ తదితర గ్రామాల్లోని చెరువు ల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. చిన్న చిన్న కుంటలు కూడా నిండాయి. ఇదిలావుండగా మండలంలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షా లకు పలు గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయి. తుంకిమెట్ల గ్రామంలో మంగలి గోపాల్, మంగలి మహిపాల్, బ్యాగరి బసప్పలకు చెందిన ఇళ్లు వర్షానికి గోడలు తడిసి కూలిపోయాయి. కూలిన ఇండ్లను మాజీ ఎంపీటీసీ, టీఆర్ఎస్ నాయ కుడు తిరుపతయ్య సోమవారం పరిశీలించారు. బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మదన్‌పల్లిలో బొగ్గుల సాయ మ్మకు చెందిన ఇల్లు వర్షానికి సోమవారం కూలిపోయింది. ఇళ్లు కూలిన సమ యంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇళ్లు కూలి పోవడంతో బాధితులు రోడ్డున పడ్డారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

పూడూరు: మండల పరిధిలోని ఈసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. కంకల్ గ్రామ సమీపంలోని ఈసీ వాగు ఇరు పక్కల పొలాల్లో నీరు నిలిచింది. చన్గో ముల్ వాగు సమీపంలోని కల్వర్టు పూర్తిగా దెబ్బతిని వాహనాల రాకపోకలకు ఇబ్బందులు నెలకొన్నాయి. చన్గోముల్ వాగు నిండుగా పారడంతో బార్లపల్లి, మామిడిపల్లి, చన్గోముల్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండల పరిధిలోని తిమ్మపూర్ గ్రామంలో ఇల్లు కూలే స్థితిలో ఉన్నట్లు గుర్తించి ఓ కుటుం బాన్ని స్థానిక పాఠశాలల్లో ఉంచినట్లు మండల తహసీల్దార్ భరత్ తెలిపారు. వర్షం వల్ల ఎలాంటి ఇబ్బందులు వచ్చిన 97046 31328కు ఫోన్ చేయాలని తహసీల్దార్ సూచించారు.

ధారూరు: మండల పరిధిలోని రుద్రారం-నాగసముందర్ మధ్య కోట్‌పల్లి ప్రాజెక్టు అలుగు పారుతున్నది. వాగు పొంగి పోర్లుతుండడంతో రుద్రారం-నాగసముందర్ మధ్య రాకపోకలు నిలచిపోయాయి. కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న వాగులు కుంటలలో భారీగా నీరు చేరింది. కురుస్తున్న వర్షాలకు ప్రయాణాలు ఆగిపోయాయి.

దోమ: తూము నుంచి వృథాగా పోతున్న నీటిని అరికట్టే విధంగా ప్రత్యేక చర్య లు తీసుకుంటున్నట్లు ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ పార్థసారథి, ఏఈ సిద్ధార్థ అన్నా రు. సోమవారం ఇరిగేషన్ ఈఈ పార్థసారథి మండల తహసీల్దార్ పురుషో త్తంతో కలిసి దోమ పెద్ద చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్‌బాబు, ఆర్ఐ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్యముదిరాజ్ పాల్గొన్నారు.

బంట్వారం: మండలంలోని నూరుళ్లపూర్ వాగు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. బ్రిడ్జి కింద చెత్తా చెదారం నిండిపోవ డంతో వరద నీరంతా వాగుపై నుంచి ప్రవహిస్తుంది. తహసీల్దార్ విజయ్‌కు మార్ జేసీబీతో చెత్తను తొలగింపజేయడంతో నీటి ప్రవాహం తగ్గిపోయింది. ప్రస్తుతం రాకపోకలకు అనుకూలంగా మారిందని తహసీల్దార్ చెప్పారు. కోట్‌పల్లి మండలంలో నాగసముందర్ బ్రిడ్జి వద్ద ప్రయాణికుల క్షేమం కొరకు తగిన చర్యలు తీసుకున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

కులకచర్ల: చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎడ్ల లాలుకు చెందిన ఇల్లు కూలిపోయింది. అయితే ఎవరికీ ప్రమాదం జరుగలేదని బాధి తుడు లాలు తెలిపారు. తమకున్న ఇళ్లు వర్షానికి కూలిపోవడంతో నిరాశ్రయుల మయ్యామని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

ధారూరు: ఉధృతంగా ప్రవహిస్తున్న కోట్‌పల్లి ప్రాజెక్టు

పూడూరు: కంకల్ వద్ద ఉరకలేస్తున్న ఈసీ వాగు

రుణమాఫీ సర్వేకు సహకరించాలి

ధారూరు, సెప్టెంబర్ 2: రుణ మాఫీపై అధికారులు నిర్వహిస్తున్న సర్వేకు రైతులు సహక రించాలని వికారాబాద్ డివిజనల్ వ్యవసాయశాఖ అధికారి స్వరూప కోరారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించేందుకు వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కుటుంబ నిర్ధారణ సర్వేను వికారాబాద్ డివిజనల్ వ్యవ సాయశాఖ అధికారి స్వరూప పరిశీలించారు. రుణ మాఫీ కాని ధారూరు గ్రామంలో ఉన్న రైతుల కుటుంబ సభ్యుల వివరాలను అధికారులు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీకీ అర్హులైన రైతుల కుటుంబ సభ్యుల వివరాలను నిర్ధారిస్తున్నట్లు వారు తెలిపారు. రుణమాఫీలో భాగంగా ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా బుక్‌లో పేర్లు వేరు వేరుగా ఉండి రుణమాఫీ కాని రైతులు రుణం తీసుకున్న బ్యాంక్‌లో సం ప్రదించాలని సూచించారు. రుణమాఫీ కాని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సంజీవ్ రాథోడ్, హరిప్రసాద్, మంజుల రైతులు ఉన్నారు.

బాలికల వసతి గృహానికి ఆర్థిక చేయూత

వికారాబాద్, సెప్టెంబర్ 2 : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కమలానగర్‌లో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం 2 కు శ్రీ సాయి కృష్ణ స్టోన్ గని వడ్డెర కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ తరపున వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు వీఆర్ అంజిలయ్య రూ.25వేల విలువ గల చెక్కును అందజేసినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్ తెలిపారు.దీనితో వసతి గృహానికి టీవీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ శాఖ తరపున వసతి గృహ బాలికల తరపున అంజిలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిలయ్య కుమారుడు నర్సింహులు, వసతి గృహ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పరిగి, సెప్టెంబర్ 2: పరిగిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునీతాపద్మా వతి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం బోధించేందుకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు పేర్కొన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేష న్‌లో 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ కలిగిన వారికి ప్రాధా న్యత ఇవ్వ నున్నట్లు తెలిపారు. బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, బోధ న అనుభవం ధ్రువీక రణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. తమ దరఖాస్తులు, ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఈనెల 3వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వికా రాబాద్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. వివరాలకు 970177 4143లో సంప్రదించాలని కోరారు.

కులగణన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

మర్పల్లి, సెప్టెంబర్ 2 : రాష్ట్రంలో బీసీల కులగణన చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిచాలని బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల సం ఘమేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ చేసిన బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరాంగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, మదు పెద్దగొల్ల, నర్సిములు యాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available,
ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

OFFICE OF THE JOINT SUB REGISTRAR-I
REGISTRAR OFFICE,
1st & 2nd FLOOR,
SONI COMPLEX, PRASHANTHI NAGAR, KUKATPALLY,
RANGA REDDY DISTRICT-500072
NOTICE
It is to inform that Sri Chava Hanumantha Rao S/o Late.Sri Chava Chinna Veera Bhadraiah R/o. Sri Nilam, Plot No. 361, Road No. 80, Jublee Hills,Hyderabad had presented a Will Deed executed by his Sister Late Smt. Katta Nagamani on 10-04-2019 which was unregistered and his Sister expired on 04-05-2019 at her residence. Further he requested this office to conduct a Will enquiry and register the Will Deed.
Take notice that the Will Enquiry is scheduled to be held in the office premises mentioned above on 24-09-2024 at 11.AM and if anybody has any objections against conducting the Will Enquire may appear before the undersigned on the said date along with the record/material available with him/her and if none has appeared on the day so fixed it will be deemed that nobody has objections to file and further action as per the law for the time being in force will be taken in the matter.
Sd/- Joint Sub Registrar-1
Registrar Office,
Ranga Reddy District
Dated:31-08-2024

ఆలయంలో పూజలు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 2: శ్రావణమాసం ముగిం పు సందర్భంగా మండలం లోని నాగిరెడ్డిపల్లి శ్రీ పర మేశ్వర దేవాలయంలో సోమవారం ప్రజలు ఘ నంగా పూజలు నిర్వహిం చారు. రాతిగుండు కిం ద వెలసిన పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించి పూ జలు చేశారు.

హైదరాబాద్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం
I.A. 1 of 2024
in
A.S.No. 1651 of 2003
దిగువ తెలిపిన వారి మధ్య:
1. మహమ్మద్ రజ్జార్ ఖాన్ తండ్రి ఎండి. ఖాన్, వయస్సు 74 సంవత్సరాలు నివాసం 16.04.527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
2. మహబూబ్ ఖాటూన్ భర్త హామీద్ అలీఖాన్ తండ్రి మహమ్మద్ సాదత్‌ఖాన్, వయస్సు 80 సంవత్సరాలు నివాసం 16-4-704, న్యూరోడ్, చంచల్‌గూడ, హైదరాబాద్.
3. మహమ్మద్ కరమ్‌ఖాన్ తండ్రి ఎం.యస్.ఖాన్, వయస్సు 75 సంవత్సరాలు, నివాసం : 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
4. Md. Mehdi అలీఖాన్ తండ్రి Md. సాదత్‌ఖాన్, వయస్సు 70 సంవత్సరాలు, నివాసం : 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
5. గౌస్ మహమ్మద్ ఖాన్ తండ్రి Md. సాదత్‌ఖాన్, వయస్సు 68 సంవత్సరాలు, నివాసం : 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
6. Md. హమీద్ అలీఖాన్ తండ్రి M.S. ఖాన్, వయస్సు 60 సంవత్సరాలు, నివాసం : 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
... పిటిషనర్లు/అప్పీలెంట్ నం. 14,13,15,16,17,18 వరుసుగా.
మరియు
1. సిల్వర్ వ్యాలీ ఫార్మ్స్, ప్రాతినిధ్యంవహించు దాని భాగస్వామి శ్రీ నరేందర్ కుమార్ అగర్వాల్ తండ్రి రాంలాల్ వయస్సు 60 సంవత్సరాలు నివాసం 8-2-268/A/18, అరోర్ కాలనీ, రోడ్ నం.3, బంజారాహిల్స్, హైదరాబాద్. 2. లీలా బాయి భర్త యస్.ఎల్. అగర్వాల్, వయస్సు 72 సంవత్సరాలు, నివాసం, ఇ.నం. 15-1-53, ఉస్మాన్ గంజ్, హైదరాబాద్. 3. చిన బసప్ప తండ్రి కలప్ప, వయస్సు 80 సం.లు నివాసం గంగారాం (గ్రా), వికారాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా. 4. వీర్ శెట్టి తండ్రి మహాలింగం వయస్సు 85 సం.లు నివాసం గంగారాం (గ్రా), వికారాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా. 5. గోపాల్ తండ్రి హసన్‌జీ వయస్సు 82 సం.లు నివాసం ఇం.నం. 136652/బి, జియాగూడ, పూరానాపూల్, హైదరాబాద్. 6. అనంతరం తండ్రి లక్ష్మయ్య వయస్సు 75 సం.లు నివాసం ఇ.నం. 6/54, ఓల్డ్ గ్లంజ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా. 7. విశ్వనాథం తండ్రి లక్ష్మయ్య వయస్సు 75 సం.లు నివాసం 6/54, ఓల్డ్ గంజ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా. 8. మొగలయ్య తండ్రి లాలయ్య వయస్సు 78 సం.ల వ్యవసాయం, నివాసం బీదర్, కర్ణాటక రాష్ట్రం. 9. రామయ్య తండ్రి లాలయ్య వయస్సు 74 సం.లు వ్యాపారం నివాసం సంగారెడ్డ్, హల్లి బీదర్, కర్ణాటక రాష్ట్రం. 10. జి. శంకరప్ప తండ్రి గాలప్ప వయస్సు 85 సం.లు నివాసం గంగారాం (గ్రా) వికారాబాద్ (మం), రంగారెడ్డి జిల్లా. 11. యాదిలాల్ తండ్రి శంకర్‌జీ వయస్సు 85 సం.లు GPA హనుమాన్‌దాస్ తండ్రి ఎం. శర్మ నివాసం. ఇ.నం. 6-2-87, చింతల్ బస్తీ, హైదరాబాద్.
... రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్ నం. 1 నుండి 11 వరకు
12. హయత్ ఖాటూన్ భర్త మొహది అలీ ఖాన్ (లేట్). 13. బుర్హాన్ ఖాటూన్ భర్త మహమ్మద్ రసూల్ ఖాన్ (లేట్). 14. అక్బర్ ఖాటూన్ భర్త మొహది హసన్ ఖాన్ తండ్రి మహమ్మద్ కరన్ ఖాన్, వయస్సు 53 సం.లు నివాసం ఇం.నం. 16-4-696, న్యూరోడ్, డబీర్‌పురా, హైదరాబాద్. 15. ఎం.డి. జాఫర్ అలీఖాన్, తండ్రి ఎం.డి. ఫతేఖాన్, వయస్సు 32 సం.లు నివాసం ఇం.నం. 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్. 16. ఎం.డి. అజాజ్ అలీ ఖాన్ తండ్రి ఎం.డి. ఫతేఖాన్, వయస్సు 30 సం.లు వృత్తి: స్టూడెంట్, నివాసం: ఇ.నం. 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్. 17. ఇక్బాల్ అలీఖాన్ తండ్రి మెహది అలీఖాన్, వయస్సు 45 సం.లు నివాసం ఇ.నం. 17-8-591, డబీర్‌పురా, హైదరాబాద్. 18. అష్జల్ అలీఖాన్ భర్త మెహది అలీఖాన్, వయస్సు 48 సంవత్సరాలు నివాసం: 17-8-591, చంచల్‌గూడ, హైదరాబాద్. 19. గౌసియా సుల్తానా తండ్రి మెహది అలీఖాన్ తండ్రి మిర్జా మెహది ఖాన్ వయస్సు 48 సం.లు నివాసం 13-6-434/సి/1, మూరుతీనగర్, రింగ్‌రోడ్, లంగర్ హౌస్, హైదరాబాద్.
... అప్పీలెంట్ నం. 2,4,6,7,8,9,10/రెస్పాండెంట్స్.
పైన తెలిపిన అపీలుదారులు గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా గారి సమక్షంలో O.S.No.29 ఆఫ్ 1991లో ఇవ్వబడిన 25.02.2003 తేదీనాటి డిక్రీ మరియు తీర్పును సవాలు చేస్తూ హైదరాబాద్ వద్ద గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమక్షంలో A.S.No.1651 ఆఫ్ 2003 ప్రకారం పైన తెలిపిన మొదటి అప్పీల్ దాఖలు చేశారు అయితే, 26.12.2022 తేదీనాటి తీర్పు ద్వారా నాన్-ప్రాసిక్యూషన్ నిమిత్తం సదరు అపీల్ అనగా A.S.No.1651 ఆఫ్ 2003 కొట్టివేయబడినది. సదరు అపీల్ కొట్టివేయబడినందున బాధపడినారు, మరియు పైన తెలిపిన సదరు పిటిషనర్లు డిలే కండోన్ పిటిషన్ (A.S.No.1651 ఆఫ్ 2004లో I.A.No.1 ఆఫ్ 2024 ద్వారా) మరియు రిస్టోరేషన్ పిటిషన్ (A.S.No.1651 ఆఫ్ 2004లో I.A.No.2 ఆఫ్ 2024 ద్వారా) దాఖలు చేశారు. గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం I.A.No.1 ఆఫ్ 2024 (కండోన్ డిలే పిటిషన్)లో ఆర్డర్ నోటీసులకు అనుమతించినది. అయితే పైన తెలిపిన అపీలీలో అపీలుదారులు అనగా అప్పీలెంట్ నెం. 2, 4, 6, 7, 8, 9, 10 మరియు ప్రతివాది/ డిఫెండెంట్ నెం.1 నుండి 11 వారికి పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల A.S.No.1651 ఆఫ్ 2003లో I.A.No.3 ఆఫ్ 2024లో ఇవ్వబడిన 13.08.2024 తేదీనాటి ఉత్తర్వు ద్వారా సదరు గౌరవనీయ న్యాయస్థానం పత్రికా ప్రచురణ ద్వారా సదరు నోటీసును అందజేయవల్సిందిగా అర్థీదారులకు ఆదేశించినది. అందువల్ల పైన తెలిపిన అపీలుదారు నెం. 2, 4, 6, 7, 8, 9, 10 మరియు ప్రతివాదు/ డిఫెండెంట్ నెం.1 నుండి 11 వారు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం సమక్షంలో హాజరు కావల్సిందిగా పైన తెలిపిన కేసు 18.09.2024న ఉ.10.30 గం.కు వాయిదా వేయబడినదని గమనించగలరు. అందువల్ల మీరు అనగా పైన తెలిపిన చిరునామాదారులు పైన తెలిపిన తేదీ మరియు సమయంకు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా హాజరు కావల్సిందిగా ఇందుమూలంగా తెలియజేయడమైనది, విఫలమైనచో సదరు విషయం మీ పరోక్షంలో విచారించి తగిన ఉత్తర్వులు జారీచేయబడతాయి.
(మీర్జా నిసార్ అహ్మద్ బేగ్ నిజామ్)
మీర్జా అమేనా బేగం, మీర్జా ముజాఫర్ అహ్మద్ బేగ్
షేక్ అహ్మద్ అలి, మహ్మద్ ముస్తఫా నవాజ్, సయ్యద్ మహమూద్ కాద్రి,
షేక్ రియాజ్ మన్సూరి, అర్థీదారుల తరపున న్యాయవాది.

అర్హులందరికీ రుణమాఫీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, సెప్టెంబర్ 2: అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సమస్యలు లేని వారికి రుణమాఫీ చేసిందని, వివిధ సాంకేతిక సమస్యలు ఉన్న రైతులకు కూడా ప్రభుత్వం త్వరలో రుణమాఫీ చేస్తుందని తెలిపారు. రుణమాఫీకి అర్హులైన వారి ఎంపిక ప్రక్రియను ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు చేపట్టినట్లు గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. త్వరలో అర్హులైనవారందరికీ తెల్ల రేషన్ కార్డులు జారీ చేస్తుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ హెల్త్‌కార్డులు అందించడంతో పాటు, రాజీవ్ ఆరోగ్యశ్రీకింద ఉచితంగా వైద్యం అందిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని వివరించారు. ఈ సమావేశంలోలో పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, పార్టీ నాయకులు అంజిలయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, విఠల్‌నాయక్, వెంకటేశ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బండవెల్కిచర్ల గిరిజన గురుకుల పాఠశాల తనిఖీ...

మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన గురుకుల పాఠశాలను పరిగి ఎమ్మెల్యే రామ్మో హన్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ప్రతి రోజూ ఉపాధ్యాయులు సక్రమంగా హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అన్ని రకాల వసతులను విద్యార్థులకు కల్పించాలని ఆదేశించారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

పరిగి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం పరిగిలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, నాయకులు లాల్‌కృష్ణప్రసాద్, వెంకట్‌రాంరెడ్డి, దండు అశోక్, చిన్న నర్సింహులు, ఆంజనేయులు, రాజపుల్లారెడ్డి, హన్మంతు, మహిపాల్ పాల్గొన్నారు.

21న వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితా

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 2 : గ్రామ పంచా యతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా రూపొందించిన ఓ